**Andhra Jyothi**

# హైదరాబాద్‌లో తగ్గిన కొత్త కొలువులు

- గత ఏడాదితో పోలిస్తే 18 శాతం

**తగ్గిన నియామకాలు**

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : జూలై నెలలో హైదరాబాద్‌లో కొత్త కొలువుల నియామకాలు నీరసించాయి. గత ఏడాదితో పోలిస్తే నియామకాలు 18 శాతం వరకు తగ్గాయి. మంగళవారం విడుదలైన నౌకరీ జాబ్ స్పీక్ ఇండెక్స్ ఈ విషయం పేర్కొంది. ఐటి సాఫ్ట్‌వేర్ రంగంలో నియామకాలు 21 శాతం పడిపోయాయి. ఐటి హార్డ్‌వేర్ కంపెనీల్లోనూ నియామకాలు గత ఏడాదితో పోలిస్తే 15 శాతం తగ్గాయి. ఐతే ఐటి ఆధారిత సేవలు, బిపిఓ సేవల కంపెనీల్లో మాత్రం నియామకాలు బాగా పుంజుకున్నాయి. ఐటి ఆధారిత సేవల కంపెనీల్లో నియామకాలు గత ఏడాదితో పోలిస్తే 46 శాతం పెరిగాయి. ఆటో, హాస్పిటాలిటీ, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్ బీమా రంగాల్లోనూ నియామకాల జోరు బాగుందని నౌకరీ డాట్ కామ్ చీఫ్ సేల్స్ ఆఫీసర్ వి సురేశ్ చెప్పారు.




ఐటీ ఆధారిత సేవల రంగం (ఐటీఇఎస్) బాగుండడంతో గత ఏడాదితో పోలిస్తే ఈ రంగంలో పని చేసే నిపుణులకు గిరాకీ 126 శాతం పెరిగింది.

**దేశ వ్యాప్తంగా...**

ఇదే సమయంలో గత ఏడాదితో పోలిస్తే జూలైలో దేశవ్యాప్తంగా కొత్త కొలువుల నియామకాలు మూడు శాతం మాత్రమే పెరిగాయి. ఈ సంవత్సరం జూన్‌తో పోలిస్తే ఇది 19 శాతం తక్కువ. ఆటో, హాస్పిటాలిటీ, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్ రంగాలు పుంజుకోవడంతో ఈ మాత్రమైనా వృద్ధి రేటు నమోదైంది. లేకపోతే పరిస్థితి మరింత విషమంగా ఉండేది.